**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.పి.నవీన్ రావు**

**రిట్ పిటిషన్ నెంబరు. 26711/2018**

**మౌఖిక ఉత్తర్వు:-**

పిటిషనరు యొక్క గౌరవనీయ న్యాయవాది మరియు గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాదుల వాదనలు వినినాము మరియు వారి అంగీకారముతో, ప్రవేశ దశలోనే రిట్ పిటిషన్ను పరిష్కరించుటకు తీసుకొనబడినది.

2. రంగ పేట మండలంలో, అంగన్ వాడి కార్యకర్త/మినీ అంగన్ వాడి కార్యకర్త/ అంగన్ వాడి హెల్పర్ ఉద్యోగముల కొరకు, ఆసక్తి కల అభ్యర్థుల దరఖాస్తు చేసుకొనవలెనని, తేది.18-07-2018 నాటి ఆర్.సి.నెం. 51/బి/2018 ద్వారా, ప్రతివాది నెం.4 ప్రకటన జారీ చెసేను.అట్టి ప్రకటనలో, ప్రతివాది నెంబరు.4 విద్యార్హతలుతో పాటు రిజర్వేషన్ నిబంధనలు ప్రత్యేకించి పేర్కొనెను, అందులో, వెంకటాపురం-I అంగన్ వాడీ కేంద్రములో, అంగన్ వాడీ కార్యకర్త ఉద్యోగమునకు బహిరంగ పోటీ కొరకు కోడ్ నెంబరు.10 నిర్దేశించెను.రిజర్వేషన్ నిబంధనలను గతంలో అనుసరించుచూ వర్తింప చేసినట్లుగా కాక మరియు బి.సి. తరగతికి రిజర్వు చేయకుండా,అంగన్ వాడి కార్యకర్త ఉద్యోగమును బహిరంగ పోటీలో ఉంచుతూ, తేది.18-07-2018 నాటి, ప్రకటన ఆర్.సి.51/బి/2018 ను జారీ చేసిన ప్రతివాది చర్యను సవాలు చేస్తూ పిటిషనరు ప్రస్తుత రిట్ పిటిషన్ ను దాఖలుచేసెను.

3. పిటిషనరు గౌరవ న్యాయవాది ప్రకారము, వెంకటాపురం-I అంగన్ వాడి కేంద్రము వెనుకబడిన తరగతులకు కేటాయించబడింది.ఇంతకు పూర్వపు ఉద్యోగి వెనుకబడిన తరగతులకు చెందినవారు.ఆమె రాజీనామా చేయుట వలన చెప్పబడిన కేంద్రములో ఖాళీ ఏర్పడినది.ఆ ఉద్యోగము గతంలో వెనుకబడిన తరగతికి చెందిన వ్యక్తిచే నిర్వహించబడినది కనుక ప్రస్తుత ఖాళీ కేవలం వెనుకబడిన తరగతులకు మాత్రమే కేటాయించవల్సి యుండును.ఇది ఇలా ఉండగా, అట్టి ఖాళీ కొరకు పోటీలో వెనుకబడిన తరగతుల వారు కోల్పోవునట్లుగా చేసి ప్రస్తుతం, అట్టి ఖాళీని చట్టవిరుద్ధంగా బహిరంగ పోటీ ఖాళీగా చూపబడినది.

4. గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాది ప్రకారం, ఒక్కొక కేంద్రము ఆధారముగా రిజర్వేషన్ వర్తింపబడదని, కానీ కేంద్రములు తరగతులుగా చేయబడి మరియు రిజర్వేషన్ సిద్ధాంతము అనుసరించబడును.గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాది ప్రకారము, ఒక నిర్దిష్ట సామాజిక సమూహానికి ఏ కేంద్రాన్ని కేటాయించలేదు.ఆయన ప్రకారం,రిజర్వేషన్ సిద్ధాంతము 2012 సంవత్సరము నుండి మాత్రమే వర్తింపబడినది. కానీ శ్రీమతి అనుసూరి మంగ 2002 సంవత్సరములో అంగన్ వాడీ కార్యకర్తగా నియమించబడినది మరియు ఆమె సాధారణ క్రమములోనే నియమించబడినది. మరియు ఆమె వెనుకబడిన తరగతికి చెందినదను కారణము పై కాదు.అంగన్ వాడి కేంద్రము, వెనుక బడిన తరగతుల బహుళ సంఖ్య ప్రాంతములో ఉన్నదను, పిటిషనరు వాదన సత్యము కాదనియు, వెనుకబడిన తరగతుల కన్నా ఎక్కువగా ఓపెన్ కేటగిరికి చెందిన వారే వున్నారనియు, ఆయన ఇంకనూ వాదించెను.

5. వెంకటాపురం – Iఅంగన్ వాడి కేంద్రము, వెనుకబడిన తరగతుల వారికి కేటాయించబడినదని చూపించడానికి, ఏ సాక్ష్యాధారములు నమోదు చేయ బడలేదు.గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాది ప్రతి వాదన చేసినట్లుగా, 2002 సంవత్సరంలో ఉద్యోగిగా నియమించబడినారు మరియు తొలిసారి 2012 సంవత్సరంలో అంగన్ వాడి కార్యకర్త నియామకమునకు రిజర్వేషన్ ప్రవేశ పెట్టబడినది. గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాది ప్రకారం రిజర్వేషన్ విధానము ఒక ప్రత్యేకించిన కేంద్రమునను వర్తించదు, కానీ అన్ని అంగన్ వాడి కేంద్రములను కలుపుట ద్వారా, సమగ్రమైన రిజర్వేషన్ విధానము పాటించబడును. రిజర్వేషన్ సిద్ధాంతము ఖచ్చితముగా పాటించబడును మరియు వెనుకబడిన తరగతుల వారికి అవసరమైన రిజర్వేషన్ శాతం వర్తింపబడును మరియు ఆ ప్రకారముగా వివిధ సామాజిక సమూహములకు రిజర్వేషన్ అంశములు ప్రకటనలో చూపించబడినవి. గౌరవనీయ ప్రభుత్వ న్యాయవాది యొక్క ఈ వివాదం పిటిషనర్ తరపు గౌరవనీయ న్యాయవాది ద్వారా వివాదాస్పదంగా లేదు.

6. అనుకోకుండా, అభ్యర్థి వెనుకబడిన తరగతులకు చెందినట్లయితే, ఆ ఉద్యోగము *వెనుకబడిన తరగతుల* వారికి శాశ్వతముగా రిజర్వు చేయబడినట్లుగా కేవలం పరిశీలించుట కాదని అర్థము ప్రతివాదులు, కేంద్రము వారీగా రిజర్వేషన్ సిద్ధాంతమును వారు చేపట్టుట లేదని, కాని కొన్ని కేంద్రములను ఒక సంఘముగా కలిపి రిజర్వేషన్ వర్తింపు చేయుచున్నారని ధృఢంగా చెప్పుచున్నారు.ఈ విషయము దృష్ట్యానే, వెంకటాపురం అంగన్ వాడి–Iకేంద్రమును వెనుకబడిన తరగతులకు రిజ్వరు చేయకుండుటను తప్పు పట్టలేము.

7. అందువలన సవాలు చేయబడిన సిబ్బంది భర్తీ ప్రకటనలో ఈ కోర్టు జోక్యమును ఆదేశించు ఎటువంటి బలహీనత నాకు కనుపించుట లేదు. ఆ ప్రకారముగా రిట్ పిటిషన్ కొట్టివేయబడినది.ఇతర పిటిషన్లు, ఏదైనా పెండింగ్ లో ఉంటే, మూసివేయబడతాయి.

పి నవీన్ రావు, న్యాయమూర్తి

తేదీ: 7-08-2018